@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శుక్రవారం 26, ఏప్రిల్ 2024 | పేజీలు: 04



## కాషాయ జెండాలు కడుపు నింపుతయా?

### పదేళ్లలో బీజేపీ ఎవరికి న్యాయం చేసింది..

- బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఒకటే..
- తెలంగాణకు మొదటి శత్రువు కాంగ్రెస్సే..
- రైతుబంధుకు పరిమితి ఎందుకు?
- వరికి రూ.500 బోనస్ ఏది?
- మంచిగున్న తెలంగాణ ఆగమైతోంది..
- బీఆర్ఎస్‌ను గెలిపిస్తే పోరాడుతామని వెల్లడి
- భువనగిరి రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ ఫైర్..

వివరాలు 02లో..



## ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తాం

- మూడోసారి అధికారంలోకి రాగానే వాటిని తొలగించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఇస్తాం
- తెలంగాణలో అవినీతి లేకుండా చేస్తాం..
- ఇక్కడ 12 సీట్లు గెల్చుకుంటాం:అమిత్ షా

నేటి ఫోకస్ న్యూస్, సిద్దిపేట/నిజామాబాద్-ఏప్రిల్ 25:

మూడోసారి అధికారంలోకి రాగానే తెలంగాణలో ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని కేంద్ర హోం మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా చెప్పా రు. ముస్లింలకు తొలగించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారు. గురు వారం సిద్దిపేటలో జరిగిన విశాల జనసభలో అమిత్ షా ప్రసంగించారు. తెలంగాణకు అవినీతి నుంచి విముక్తి కల్పిస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం మిగతా 2లో..




## రిజర్వేషన్ల రద్దుకు మోదీ కుట్ర

### అందుకే 400సీట్ల రాగం అందుకున్నరు

- వేసే ప్రతీఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే..
- బీజేపీకి ఓటు వేస్తే హక్కును కాలరాసుకున్నట్టే
- జిఎస్టీతో ప్రజలపై మోయలేని భారం
- బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్
- గాంధీభవన్‌లో ఆవిష్కరించిన సిఎం రేవంత్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్25:

రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని పిసిసి చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారని అన్నారు. పదేండ్ల బీజేపీ పాలనపై గాంధీభవన్‌లో ప్రజాచార్జ్ షీట్‌ను రేవంత్ రెడ్డి విడుదల చేశారు. బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్ ని కాంగ్రెస్ ఆవిష్కరించింది. పదేళ్ల మోసం-వందేళ్ల విధ్వంసం అంటూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ మిగతా 2లో..





## ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్/అమరావతి-ఏప్రిల్25:

తెలుగు రాష్ట్రాల్లో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. నేడు చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలతోపాటు డమ్మీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు భారీగానే నామినేషన్లు వేశారు. రేపు(శుక్రవారం) నామినేషన్లు పరిశీలించనున్నారు. ఈనెల 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. కాగా ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలతోపాటు తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు, కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు(ఉప) మే 13న ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఫలితాలు మిగతా 2లో..

### నేడు గన్‌పార్క్‌కు నేనొస్తున్నా...

## దమ్ముంటే నువ్వూ రా..

### 'రాజీనామా'పై సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్25:

తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మెదక్ రోడ్ షోలో ఎమ్మెల్యే హరీష్ రావు సంచలన కామెంట్స్ చేశారు. అమరవీల స్థూపం వద్దకు రాజీనామా పత్రంతో తాను వస్తానని.. నువ్వు వస్తావా.. అని ప్రశ్నించారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేయడం నిజమైతే, ఆరు హామీలు అమలు చేయడం నిజం అయితే అమరవీరుల స్థూపం వద్దకు రా.. రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో మిగతా 2లో..



## కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ చంద్రఘోష్ సమీక్ష

- అవకతవకలపై పలు విషయాల్లో ఆరా
- అవసరమైతే కేసీఆర్‌ను విచారిస్తామని వెల్లడి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్25:

కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇరిగేషన్ అధికారులతో జ్యుడిషియల్ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రఘోష్ సమావేశం అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు భద్రత, పిల్లర్ల కుంగుబాటుపై జసిస్ట్ చంద్రఘోష్, ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. అవసరమైతే మాజీ సీఎం కేసీఆర్ ను పిలిచి మాకు కావాల్సిన సమాచారాన్ని తీసుకుంటామన్నారు. రెండు మూడు రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పేపర్ ప్రకటన ఇచ్చి ప్రజల అభిప్రాయ సేకరణ చేస్తామన్నారు. నిపుణుల అభిప్రాయాలను తీసుకొని విచారణ మొదలు పెడతామని జస్టిస్ చంద్రఘోష్ మిగతా 2లో..



## జేఈఈ మెయిన్‌లో తెలుగోళ్ల సత్తా

- 22మంది తెలుగు విద్యార్థులకు 100పర్సంటైల్
- 15మంది తెలంగాణ వారు, ఏడుగురు వారు..
- 5 విభాగాల్లో 24 మంది టాపర్లు మనోళ్లే
- జనరల్ క్యాటగిరీలో 40 మందికి 12 మంది
- ఈడబ్ల్యూఎస్‌లో టాపర్లు అందరూ కూడా..
- జేఈఈ మెయిన్ సెషన్ 2 ఫలితాలు విడుదల
- దేశవ్యాప్తంగా 2.5 లక్షల మందికి జేఈఈ
- అడ్వాన్స్‌డ్‌కు అర్హత.. మే 26న తుది పరీక్ష

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, ఏప్రిల్ 25:

జేఈఈ మెయిన్‌లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు మళ్లీ సత్తా చాటారు. అత్యుత్తమ మార్కులతో జాతీయ స్థాయిలో మెరిశారు. ఈ నెల 4-12 తేదీల్లో నిర్వహించిన సెషన్-2 (పేపర్-1 బీఈ, బీటెక్) పరీక్ష ఫలితాలను జాతీయ పరీక్షా సంస్థ (ఎన్టీఏ) గురువారం విడుదల చేసింది. దేశవ్యాప్తంగా 10.67 లక్షల మంది రాసిన మిగతా 2లో..

### యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు

## లైన్ క్లియర్

- ఎట్టకేలకు పర్యావరణ అనుమతి లభ్యం
- విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు..!

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్25:

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు ఎట్టకేలకు పర్యావరణ అనుమతి లభించింది. పర్యావరణ అనుమతులను సిఫారసు చేస్తూ కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల మంత్రిత్వ మిగతా 2లో..



## ఘోర ప్రమాదం

- శుభకార్యానికి వెళ్తుండగా ఘోర ప్రమాదం..
- ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం

నేటి ఫోకస్ న్యూస్, సూర్యాపేట-ఏప్రిల్25:

శుభకార్యానికి వెళ్తుండగా సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొని ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. కోదాడ పట్టణ పరిధిలోని మిగతా 2లో..



## ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి..)

వెల్లడికానున్నాయి. తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు 547 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 29 నామినేషన్‌లు దాఖలయ్యాయి. ఇక ఏపీలో ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలకు 4210 నామినేషన్లు దాఖలయ్యాయి. 25 లోక్‌సభ స్థానాలకు 731 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ చంద్రఘోష్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి..)

అన్నారు. విచారణలో ఎన్ డీ ఎస్ ఏ, విజిలెన్స్ రిపోర్ట్, కాగ్ రిపోర్టును పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఇంజనీర్లు, ఎన్ డీఎస్ ఏ అథారిటీతో కూడా సమావేశం అవుతామన్నారు. వీరిచ్చే టెక్నికల్ అంశాలను పరిగణనలోకి తీసుకొని విచారణ కొనసాగిస్తామన్నారు. కాళేశ్వరం బ్యారేజీతో సంబంధమున్న ప్రతి ఒక్కరిని కలిసి సమాచారం సేకరిస్తామన్నారు. లీగల్ సమస్యలు తలెత్తకుండా విచారణ కొనసాగిస్తామన్నారు.రెండోసారి మేడిగడ్డ గ్రౌండ్ కు వెళ్లి బ్యారేజీలను పరిశీలిస్తామన్నారు.నిర్మాణ సంస్థలతోపాటు అవసరమైతే రాజకీయ నాయకులకు సైతం నోటీసులు ఇస్తామన్నారు. సెకండ్ విజిట్లో మేడిగడ్డ గ్రౌండ్ కు వెళ్లి బ్యారేజీలను పరిశీలన చేస్తాం. ఇప్పటివరకు పవర్ పాయింగ్ ప్రజెంటేషన్ల ద్వారా విషయాలను తెలుసుకున్నాను. నివేదిక ల ఆధారంగానే విచారణ కొనసాగుతుందన్నారు జస్టస్ చంద్రఘోష్. దానితోపాటు ప్రజలనుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోనికి తీసుకుంటామని జస్టిస్ చంద్రఘోష్ వివరించారు.

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు లైన్ క్లియర్

(మొదటి పేజీ తరువాయి..)

శాఖకు చెందిన నిపుణుల కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో చివరి దశకు చేరుకున్న ప్లాంట్ పనులతో విద్యుత్ ఉత్పత్తి దిశగా అధికారులు అడుగులు వేసే అవకాశం ఉంది. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 2015లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి థర్మల్ ప్లాంట్ (%వైూ%) నిర్మాణాన్ని చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో %వైూ% నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు అదనంగా కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. తాజాగా పవర్ ప్లాంట్ అంచనా వ్యయం రూ.50 వేల కోట్లకు చేరింది. యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణంలో పర్యావరణ ఉల్లంఘనలో జరిగాయని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (%చీ+ు%)కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. పర్యావరణ అనుమతి కోసం తిరిగి టర్మ్ అండ్ రిఫరెన్స్(%బూా=%) జారీ చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. అనుమతులు వచ్చేవరకు ప్లాంట్ నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశించింది. ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో రాష్ట్ర అధికారులు గత ఏడాది నవంబర్ 8న మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపి పర్యావరణ అనుమతుల కోసం ప్రతిపాదనను కేంద్రానికి పంపారు. ప్రతిపాదనలను పరిశీలించిన నిపుణుల మదింపు కమిటీ ప్లాంటు రెండో దశ నిర్మాణానికి అనుమతులను సిఫార్సులను చేసింది. కొన్ని షరతులతో కూడిన అనుమతిని పర్యావరణ శాఖ మంజూరు చేసింది. పర్యావరణానికి ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని అనుమతులు సూచించింది. ముఖ్యంగా ప్లాంట్ పరిసరాల్లో మూడు వరుసల్లో మొక్కలు 2024 జూన్ నాటికి నాటాలని ఆదేశించింది. సామాజిక బాధ్యత కింద పనులు చేపట్టేందుకు వంద కోట్లను కేటాయించాలని సూచించింది. థర్మల్ కేంద్రం నుంచి వెలువడే బూడిదను వంద శాతం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అనుమతుల్లో పేర్కొంది. ప్లాంట్ కు 10 కిలోమీటర్ల లోపు ఉండే స్థానికుల ఆరోగ్యాన్ని కాపాడుతూ ఉచిత వైద్య సేవలు అందించాలని ఆదేశించింది.మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం పవర్ ప్లాంట్ నిర్మాణంపై విచారణకు ఆదేశించింది. థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు అందడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాలపై జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి విచారణ జరుపుతున్నారు.ం

## ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

శ్రీరంగాపురం సమీపం లో జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వెనక నుంచి కారు బలంగా ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ఓ చిన్నారితో సహా ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం ఎల్ గోవిందాపురం గ్రామానికి చెందిన శ్రీకాంత్ కుటుంబ సభ్యులు కారులో హైదరాబాద్ నుంచి విజయవాడకు పయనమయ్యారు. విజయవాడ సమీపంలో ఉన్న గుణదలలోని టెంపుల్ లో చిన్నారికి చెవులు కుట్టించేందుకు బయలుదేరారు. కారులో మొత్తం పది మంది ప్రయాణిస్తున్నారు. కోదాడ పట్టణ సమీపంలోని దుర్గాపురంలో అప్పటికే బ్రేక్ డౌన్ అయి లారీ ఆగిపోయింది. దీన్ని గమనించని కారు వేగంగా వచ్చి, ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. దీంతో ఆరుగురు అక్కడికక్కడే చనిపోయారు. మృతుల్లో ఓ చిన్నారి కూడా ఉంది. తీవ్రంగా గాయపడ్డ ముగ్గురు చిన్నారులు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని సహాయచర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో కారులో ఎనిమిది మంది ప్రయాణిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆరుగురు ఘటనాస్థంలోనే చనిపోగా, గాయపడిన ఇద్దరిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారు హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళు తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.మృతులలను ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం ఎల్ గోవిందపురం చెందిన వారుగా గుర్తించారు. ఒకరు కోదాడ మండలం చిమిర్యాలకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారని, హైదరాబాద్ నుండి విజయవాడ గుణదల దేవాలయంలో పాపకు చెవులు కుట్టించేందుకు వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. చనిపోయిన వారిని మాణిక్యమ్మ, చందర్రావు, కృష్ణంరాజు స్వర్ణ, శ్రీకాంత్, లాస్యగా నిర్ధారించారు. గాయపడ్డ వారిలో నాగమణి అనే మహిళ పరిస్థితి విషమంగా ఉంది. ఘటనాస్థలికి చేరుకొని పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం ధాటికి కారు లారీ కిందకు వెళ్లిపోయింది.

# రిజర్వేషన్ల రద్దుకు మోదీ కుట్ర

(మొదటి పేజీ తరువాయి..)

విడుదల చేసింది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400 సీట్లు కావాలని అంటోంది.. 2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది.. అంటూ ఆరోపించారు. బిజెపికి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి.. ఈ ఎన్నికలు రెఫరెండం.. అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి దీపాదాస్ మున్షీ, మంత్రులు కోమటిరెడ్డి, భట్టి ,పొన్నం పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. రిజర్వేషన్లు ఉండాలా.. వద్దా అనే దానికి ఈ లోక్‌సభ ఎన్నికలు రెఫరెండం అని అన్నారు. బీజేపీ ఒక్క సీటు గెలిచినా రిజర్వేషన్ల హక్కులను కాలరాస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను కొనసాగిస్తామన్నారు. రిజర్వేషన్లు ఉండాలనేవాళ్ళు కాంగ్రెస్‌కి, వద్దు అనేవాళ్ళు బీజేపీకి ఓటేయాలని సూచించారు. గత పదేళ్లుగా బీజేపీ ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేసిందని సీఎం రేవంత్ ఆరోపించారు. సీఏఏ, ఆర్టికల్ 370రద్దు, రైతుల చట్టాలు ..ఇలా ప్రతిపక్షాలు వద్దని వారించినా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయాలనే భావాజాలంతో ఆర్ఎస్ ఎస్ ఉందన్నారు. అప్పుల ఊబిలో నయా భారతాన్ని మోదీ తాకట్టు పెట్టారని సీఎం రేవంత్ ఆరోపించారు . 2014 నుంచి మోదీ ఒక్కరే 113 లక్షల కోట్ల అప్పులు చేశారని చెప్పారు. దేశం మీద 168 లక్షల కోట్లు భారం మోపారని తెలిపారు. జీఎస్టీ పేరుతో పన్నులు విధించి కేంద్రం ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. పిల్లలు వాడే పెన్సిల్ పై కూడా మోదీ జీఎస్టీ వేశారని..భక్తులమని చెప్పుకునే బీజేపీ చివరకు అగరబత్తులపై కూడా జీఎస్టీ వేసిందని విమర్శించారు. దానీ,అంబానీ,అమెజాన్ ల ఒత్తిడిలకు మోదీ సర్కార్ తలొగ్గిందని మండిపడ్డారు. మోదీ 10 సంవత్సరాలలో ప్రభుత్వం సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మేశారని ఆరోపించారు. రూ.60 ఉన్న పెట్రోల్ రేటును ఇవాళ 110కి పెంచారని .. సామాన్యులు కూడా బతకలేని విధంగా నిత్యవసర ధరలు పెంచారని ధ్వజమెత్తారు. మళ్లీ మోదీ వస్తే దేశం సర్వనాశనమేనని అన్నారు. శసంపదను బీజేపీ ధనవంతులకు దోచిపెట్టిందని మండిపడ్డారు. దేశాన్ని, సంపదను కాపాడేందుకు కాంగ్రెస్ పోరాదుతోందన్నారు. మోదీ ప్రభుత్వం పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి కేవలం 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందన్నారు. ఢిల్లీ సరిహద్దులో లక్షల మంది రైతులు 16 నెలలు ధర్నా చేశారని ఆరోపించారు. రైతులను ఆదుకుంటామని చెప్పి 3 నల్ల చట్టాలు తెచ్చారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా.. కృష్ణా జలాల్లో వాటా వంటి అంశాలతో ఛార్జ్‌షీట్ లో పలు విషయాలను ప్రస్తావించింది.. వందేళ్లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలనేదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 2025కు వంద సంవత్సరాలు అవుతుంది. అందుకే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో టూ థర్డ్ మెజార్టీ వస్తే.. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ రేవంత్ రెడ్డి అన్నారు. అలా జరగకుండా ఉండాలంటే బీజేపీకి ఓటు వెయ్యొద్దంటూ సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలు ఇస్తామని మోదీసర్కార్ మోసం చేసిందని.. కొందరి ఒత్తిళ్లకు మోదీ తలొగ్గారంటూ రేవంత్ పేర్కొన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు.. హామీ ప్రకారం పదేళ్లలో 20కోట్ల ఉద్యోగాలివ్వాలి.. కానీ 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. అంతేకాకుండా.. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామన్నారు.. రూ.15 పైసలు కూడా వేయలేదన్నారు. అగ్గిపెటటె, అగరుబత్తిపై కూడా జీఎస్టీ విధించారు.. నయా భారతాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారంటూ సీఎం రేవంత్ రెడ్డి ÷ర్ అయ్యారు. పదేళ్లలో మోదీ రూ.113 లక్షల కోట్ల అప్పు చేశారు.. ఎల్ఐసీ సహా ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నారన్నారు.. డబుల్ ఇంజిన్ అంటూ బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని.. దేశ ఆస్తులు, సంపదను బడా వ్యాపారులకు అప్పగించాలని మోదీ ప్రభుత్వం చూస్తోందన్నారు.

# కాషాయ జెండాలు కడుపు నింపుతయా?

**నేటి ఫోకస్ న్యూస్, యాదాద్రి-ఏప్రిల్ 25:** దేశంలో ఎన్నో సమస్యలుంటే మోదీ ప్రభుత్వానికి అక్షింతలు కలుపుడు, తీర్థం పుచ్చుకునుడు, పులిహోర పొట్లాలు తినుడుతోనే సరిపోయిందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు విమర్శించారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని పెద్దపెద్ద మాటలు చెప్పారని.. కానీ గత పదేళ్లలో ఏ ఒక్క వర్గం ప్రజలకూ న్యాయం జరగలేదని మండిపడ్డారు. ఈ కాషాయ జెండాల ఊరేగింపులు మన కడుపు నింపుతాయా, పొలాలకు నీళ్లు తెస్తయా అని విమర్శించారు. బీజేపీ హయాంలో పెద్దపెద్ద నేరాలు జరిగాయని, రూపాయి విలువ దారుణంగా పడిపోయిందని ఆరోపించారు. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీయే మొదటి శత్రువని.. ఆ పార్టీ వల్ల 58ఏళ్లు అనేక కష్టాలు పడ్డామని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రజల తరపున నిలబడి పోరాటం చేస్తానని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ చేపట్టిన బస్సుయాత్ర గురువారం యాదాద్రి జిల్లా కేంద్రం భువనగిరికి చేరుకుంది. ఈ సందర్భంగా కేసీఆర్ పట్టణంలో రోడ్ షో, కార్నర్ మీటింగ్ నిర్వహించి ప్రసంగించారు. "వ్యవసాయ బోర్లకు మీటర్లు పెట్టాలని.. లేకుంటే ఎమ్మెల్యేలను కొంటాం.. నన్ను దించేస్తామని మోదీ బెదిరించారు. ఈ రాష్ట్రానికి వచ్చే రూ.25 వేల కోట్లు ఇవ్వబోమన్నారు.. ఇదే బీజేపీ దందా. కానీ నా తలకాయ తెగిపడ్డా సరే బోర్లకు మీటర్లు పెట్టనని చెప్పిన. రైతులు ఈ విషయం గుర్తుంచుకోవాలి. మోదీ సర్కారు తెలంగాణకు నవోదయ పాఠశాలలు, మెడికల్ కాలేజీలు ఇవ్వలేదు.

పదేళ్లు కష్టపడి నిలబెట్టిన

1956 నుంచి ఇప్పటిదాకా తెలంగాణ శత్రువు కాంగ్రెస్ పార్టీ. భువనగిరి, ఆలేరు, జనగామ ప్రాంతాలు ఎంతో గోసపడ్డాయి. వలసలు, అనేక రకాల బాధలు ఉండేవి. ఎవరూ ధైర్యం చేయ కపోయినా



తెలంగాణ డెవలప్ కావాలని ఉద్యమం ప్రారంభించిన. 15 ఏళ్లు కొట్లాడిన. చివరికి చావు నోట్లో తలకాయ పెట్టి కొట్లాడితే తెలంగాణ వచ్చింది. 10 ఏళ్లు రాష్ట్రాన్ని కష్టపడి నిలబెట్టిన. మంచి పథకాలు పెట్టిన. రైతుబంధు, 24గంటల విద్యుత్ ఇచ్చినం. నీళ్లు ఇచ్చుకున్నాం. ఒక్క గింజ మిగలకుండా ధాన్యం కొనుగోళ్లు చేసినం.

రైతులకు మళ్లీ కష్టాలు వచ్చాయి..

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చింది. రూ.15 వేలు రైతు బంధు, 2లక్షలు రుణ మాఫీ అన్నారు. రైతుబంధు అందరికీ వచ్చిందా? 5 ఎకరాలకే ఇస్తామంటూ దగా చేస్తున్నరు. మంచిగున్న కరెంటును నాశనం చేసి పొలాలను ఎండబెడుతున్నరు. ధాన్యం కొనుగోళ్లలో గోల్‌మాల్ చేస్తున్నరు. బీఆర్ఎస్ పాలనలో రైతుల ఆత్మహత్యలు ఆగినయ్. కాంగ్రెస్ రాగానే 225 మంది రైతులు చనిపోయారు. రైతుబీమా దిక్కే లేదు. వరికి రూ.500 బోనస్ ఏది? మహిళలకు నెలకు రూ.2,500 సాయం ఏది? ఆడపిల్ల లకు స్కూటీలు ఏమైనయ్? కల్యాణలక్ష్మి తులం బంగారం ఏది?

మంచిగున్న తెలంగాణ ఆగమైతుంటే చూస్తూ ఊరుకోవాలా? పోరాడాలా? కేసీఆర్‌ను కిందపడేసి కొట్లాడుమంటే ఎట్లా? బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. హామీలు అమలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుతాం" అని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్, ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు.

**తెలంగాణ కోసమే కేసీఆర్‌ను పుట్టించిండు**

"భగవంతుడు కేసీఆర్‌ను తెలంగాణ కోసమే పుట్టించిండు. తెలంగాణ ప్రజల గుండె చీల్చితే కనిపించేది కేసీఆర్.. కేసీఆర్ గుండె చీలిస్తే కనిపించేది తెలంగాణ ప్రజలు. కొట్లాడటానికి బలం కావాలంటే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే.. కాంగ్రెస్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్లే. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే లోక్‌సభలో మోదీపై ఫైటింగ్ చేస్తరు. భువనగిరిలో బలహీన వర్గాలకు చెందిన క్యామ మల్లేశ్‌ను గెలిపించండి. మా వయసు మీరిపోతోంది. ఈ తెలంగాణ మీది.. ముందుకు నడిపేది మీరు.. ఈ ఎన్నికల్లో ఎవరు గెలిస్తే లాభం జరుగుతుందో వారికి ఓటు వేయండి" అని యువతకు కేసీఆర్ పిలుపునిచ్చారు.

**ఓట్లు.. ఒట్లు.. ఇదే తీరు?**

"ఓ పార్టీ దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుక్కుంటుంది. ఇంకో పార్టీ ఏ ఊరికి పోతే ఆ దేవుడి మీద ఒట్టుపెట్టుకుంటోంది. ఒకడేమో ఓట్లు.. ఇంకొకడేమో ఒట్లు అంటున్నరు. మనం అద్భుతంగా యాదాద్రి నిర్మాణం చేసుకున్నాం. ఏనాడైనా యాదగిరిగుట్టను ఓట్ల కోసం వాడుకున్నామా? ఒకడొచ్చి బీఆర్ఎస్ బీజేపీకి బీ టీం అంటాడు. భువనగిరిలోనేమో బీజేపీ, కాంగ్రెస్ రెండు కలిసిపోయి మున్సిపల్ చైర్మన్‌ను తీసేసి కాంగ్రెస్ వాళ్లు చైర్మన్, బీజేపీ వాళ్లు వైస్ చైర్మన్ తీసుకున్నారు. మరి ఎవరు ఎవరికి బీ టీమ్ ప్రజలు గుర్తించాలి.

# నేడు గన్‌పార్క్‌కు వస్తున్నా.. దమ్ముంటే నువ్వూ రా..

(మొదటి పేజీ తరువాయి..)

పెడదామన్నారు. నువ్వు చెప్పినవి అమలు చేస్తే తన రాజీనామా లేఖను ఆ మేధావులు, స్పీకర్?కి ఇస్తారు. ఒకవేళ చేయకుంటే నీ రాజీనామా లేఖను గవర్నర్?కు ఇస్తారని తెలిపారు. నువ్వు మాట మీద నిలబడే వాడివి అయితే రా అంటూ సవాల్ విసిరారు. ఉద్యమ కారులు అంటే బిఆర్ఎస్ పార్టీ అని కొనియాడారు. బీఆర్ఎస్ నాయకులను చూస్తే ఎండ కూడా బయపడుతున్నది అంటూ తమ శక్తి, స్థాయి గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 25 ఏళ్ళుగా మెదక్?లో గులాబి జెండా ఎగురుతున్నది. ఇతర జెండాలేవీ ఎగురలేదని గుర్తు చేశారు. మెదక్ జిల్లా గులాబి అడ్డా. మళ్ళీ బిఆర్ఎస్ గెలువబొతున్నదని జోస్యం చెప్పారు.10 ఎళ్ళలో కేసీఆర్ ఏం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అడుగుతున్నారు. కేసీఆర్ వల్లనే జిల్లా అయ్యింది. కొత్తగా నిర్మించిన కలెక్టరేట్ భవనం నిర్మించబడిందని చెప్పారు. కాబట్టే నామినేషన్?కు మెదక్?కు వచ్చినట్లు తెలిపారు. మెదక్?ను ఇందిరా గాంధీ అభివృద్ధి చేసిందని పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. సందర్భం వచ్చినప్పుడల్లా పేగులు మెడలో వేసుకుంటా అంటున్నారు. అలా రాక్షసులు వేసుకుంటారని, సీఎం రేవంత్ తన స్థాయిని తగ్గించుకొని మాట్లాడుతున్నారన్నారు. మెదక్ అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు సీఎం రేవంత్?కు లేదని చెప్పారు. తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి, మెడికల్ కాలేజీలు తెచ్చింది కేసీఆర్ అని ఈ సందర్భంగా మరోసారి చెప్పారు. అందమైన నాలుగు లైన్ రహదారి తీసుకు వచ్చింది బీఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ అమలు అని బాండ్ పేపర్ మీద రాసారు. ఇప్పుడు బాండ్ పేపర్ పరువు తీశారు అని ఎద్దేవా చేశారు. ఈ ముఖ్యమంత్రికి తన ఎత్తు గురించి ఉన్న ధ్యాస రైతుల సమస్య పట్ల లేదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 200 పైగా రైతులు చనిపోయారు. ఆటో కార్మికులు 30 మంది చనిపోయారని.. వారిని పరామర్శించకుండా ఢిల్లీలో తిరుగుతారని కౌంటర్ వేశారు. బిజెపి రఘునందన్ మాటలు నమ్మడమంటే నీళ్లు లేని బావిలో దూకడమే అని విమర్శించారు. దుబ్బాకలో అలాగే మాట్లాడితే అక్కడ ప్రజల బుద్ధి చెప్పారని తెలిపారు. బిజెపి ఏ వర్గాలకు మేలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ గెలిస్తేనే కాంగ్రెస్ వాళ్ళ మెడలు ఒంచడం సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ వాళ్లను భూమి మీద దించాలంటే వెంకట్రామ రెడ్డిని గెలిపించాలని కోరారు.

## ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

చేసిన అవినీతిని ప్రస్తుత కాంగ్రెస్ ఎందుకు వెలికితీయడం లేదని ప్రశ్నించారు. ఇక్కడి ప్రభుత్వం ఢిల్లీ కాంగ్రెసకు ఏటీఎంగా మారిందన్నారు. మూడో సారి మోదీ ప్రధానమంత్రి కాగానే తెలంగాణలో అవినీతి కనుమరుగు అవుతుందని వెల్లడించారు. తెలంగాణలో బీజేపీ 12 స్థానాలు, దేశంలో 400 పైచిలుకు సీట్లు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిసకు భయ పడి సెప్టెంబరు 17న విమోచన దినోత్సవం కూడా జరపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికీ భయపడకుండా బీజేపీ విమోచన దినోత్సవాన్ని జరుపుతోందని గుర్తుచేశారు. మెదక్‌లో రఘునందన్ రావును గెలిపించాలని కోరారు. దేశంలో క్లిష్టమైన అనేక సమస్యలను పరిష్కరించామని అమిత్ షా చెప్పారు. అయోధ్య కేసును గెలిచి, భవ్యమైన రామాలయాన్ని నిర్మించామని తెలిపారు. అయోధ్యలో రామ మందిరం కట్టవద్దనే ఆలోచన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో ఉండేదని ఆరోపించారు. ఇక ఆర్టికల్ 370ని రద్దు చేసి కశ్మీర్ అంశానికి శాశ్వత పరిష్కారం చూపించిన ఘనత బీజేపీకే దక్కుతుందని వెల్లడించారు. కాగా, మధ్యాహ్నం 12 గంటలకు సభకు రావాల్సిన షా.. 1.56 గంటలకు వేదికపైకి వచ్చారు. కేవలం 8 నిమిషాల పాటు మాట్లాడి ముగించారు. అమిత్ షా ప్రసంగిస్తుండగా సభ మధ్యలో నుంచి ఒక్కసారిగా నిరసన గళాలు వినిపించడంతో రసాభాసగా మారింది. తమ డబ్బులు చెల్లించాలంటూ కొంతమంది 'సహారా' బాధితులు నినాదాలు చేశారు. పోలీసులు వారించినా ఆగలేదు. ప్రపంచం మొత్తం మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తోందని, మోదీ మూడోసారి ప్రధాని అయ్యే విధంగా అందరూ మద్దతివ్వాలని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి కోరారు. గురువారం నిజామాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనంతా అవినీతి, అక్రమాలేనని దేశ రక్షణను కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజలను దోచుకునే పార్టీలని ఆరోపించారు. ఇండియా కూటమికి విదేశాల నుంచి కూడా ఫండింగ్ వస్తోందని ఆరోపించారు. ఇందూరులో ప్రధాని మోదీని చూసి అర్వింద్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అర్వింద్‌ను గెలిపిస్తే పసుపు బోర్డును పూర్తిస్థాయిలో పని చేయిస్తారని చెప్పారు.

## జేఈఈ మెయిన్‌లో తెలుగోళ్ల సత్తా

(మొదటి పేజీ తరువాయి..)

ఈ పరీక్షలో 56 మంది 100 పర్సంటైల్ సాధించగా, వీరిలో 22 మంది తెలుగు రాష్ట్రాల విద్యార్థులే. వీరిలో తెలంగాణ నుంచి 15 మంది, ఆంధ్రప్రదేశ్ నుంచి ఏడుగురు ఉన్నారు. ఇద్దరు విద్యార్థినులు (సాన్వి జైన్- కర్ణాటక), శైనా సిన్హా- ఢిల్లీ) మాత్రమే 100 పర్సంటైల్ సాధించారు. సెషన్-2లో మొత్తం 3,29,600 మంది పరీక్షకు హాజరయ్యారు.

**ఈడబ్ల్యూఎస్‌లో టాపర్లంతా మనోళ్లే...**

100 పర్సంటైల్‌తో సత్తా చాటిన తెలుగు రాష్ట్రాల విద్యార్థులు వివిధ కేటగిరీల్లోనూ ఆలిండియా టాపర్లుగా నిలిచారు. దేశవ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ విభాగంలో 1,34,465 లక్షల మంది పరీక్ష రాయగా ఆరుగురు మాత్రమే 100 పర్సంటైల్ సాధించారు. వీరంతా తెలుగు విద్యార్థులే కావడం విశేషం. ఇందులో తెలంగాణ నుంచి నలుగురు, ఏపీ నుంచి ఇద్దరు ఉన్నారు. జనరల్ విభాగంలో మొత్తం 3,77,921 మంది పరీక్ష రాయగా 40 మంది 100 పర్సంటైల్ సాధించారు. వీరిలో తెలంగాణ నుంచి 9, ఏపీ నుంచి ముగ్గురు.. మొత్తం 12 మంది తెలుగు విద్యార్థులు ఉన్నారు. ఓబీసీ నాన్ క్రీమిలేయర్ (ఎన్‌సీబీ) విభాగంలో మొత్తం 10 మంది 100 పర్సంటైల్ సాధించగా వీరిలో తెలంగాణ నుంచి ఇద్దరు, ఏపీ నుంచి ఇద్దరు ఉన్నారు. దివ్యాంగుల విభాగంలో (పీడబ్ల్యూడీ) 3,369 మంది పరీక్షకు హాజరవ్వగా తెలంగాణ విద్యార్థి చుంచికల శ్రీచరణ్ టాపర్‌గా నిలిచాడు. ఎస్టీ విభాగంలో తెలంగాణ విద్యార్థి జగన్నాథం మోహిత్ ప్రథమ స్థానం సాధించాడు.

**మే 26న జేఈఈ అడ్వాన్స్‌డ్..**

జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష మే 26న జరగనుంది. దీన్ని ఈసారి ఐఐటీ మద్రాస్ నిర్వహించనుంది. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నారు. జేఈఈ మెయిన్‌లో కటాఫ్ మార్కులు సాధించిన దాదాపు రెండున్నర లక్షల మంది అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించారు. ఈ నెల 27 నుంచి మే 7వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. జూన్ 9న ఫలితాలు ప్రకటిస్తారు.

# పులివెందులలో సీఎం జగన్ నామినేషన్

- జై జగన్ నినాదాలతో మార్మోగిన పులివెందుల
- పసుపుమూకలతో చేతులు కలిపిన చెల్లెమ్మలు
- కుట్రలు చేసిన వారితో చేతులు కలిపిన వారు వారసులా?
- అవినాశ్ రెడ్డి ఎలాంటి తప్పూ చేయలేదని వ్యాఖ్య
- చెల్లెళ్లపై ఘాటుగా విమర్శలు చేసిన సిఎం జగన్





**నేటి ఫోకస్ న్యూస్, కడప-ఏప్రిల్25:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. గురువారం ఉదయం పులివెందులలోని మినీ సెక్రటేరియట్‌లోని ఆర్వో ఆఫీస్‌లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. సీఎంతో కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఉన్నారు. అంతకుముందు ఆయన స్థానిక సీఎస్ఐ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభలో సీఎం జగన్ పాల్గొన్నారు. చంద్రబాబు కుట్రలను ఎండగట్టిన జగన్.. పులివెందుల తన ప్రాణం అంటూ భావోద్వేగంగా ప్రసంగించారు. వైఎస్సార్ కుటుంబ సభ్యులుగా చెప్పుకుంటూ రాజకీయం చేస్తున్న కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిల, ఆమెకు మద్దతుగా నిలిచిన వివేకా కూతురు సునీతలపై విమర్శలు సంధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం జగన్ పర్యటన సందర్భంగా పులివెందుల జై జగన్ నినాదాలతో మార్మోగిపోయింది. స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ.. పులివెందుల నా ప్రాణం అంటూ భావోద్వేగంగా ప్రసంగించారు. అదే సమయంలో చంద్రబాబు అండ్ కో కుట్రలను జగన్ ఎండగట్టారు. వైఎస్సార్ కుటుంబ సభ్యులుగా చెప్పుకుంటూ రాజకీయం చేస్తున్న కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిల, ఆమెకు మద్దతుగా నిలిచిన వివేకా కూతురు సునీతపై జగన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తన చిన్నాన్న వివేకాను చంపిన వాళ్ళెవరో ప్రజలకు తెలుసని, అవినాష్ రెడ్డి జీవితాన్ని నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. దివంగత వైఎస్సార్‌పై కుట్రలు చేసిన వారితో తన చెల్లెమ్మలు చేతులు కలపడం దుర్మార్గమని, ప్రజలు ఈ చెడిపోయిన రాజకీయాల్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. కష్టకాలంలోనూ పులివెందుల తనకు అండగా నిలిచిందని, నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ కలను త్వరలోనే సాకారం చేస్తానని చెప్పారు. వైఎస్ వివేక హత్య కేసులో తనపై తన పార్టీ అభ్యర్థి అవినాష్‌పై వస్తున్న ఆరోపణలపై స్పందించారు. ఈ కేసులో అవినాష్ ఎలాంటి తప్పు చేయలేదని నమ్మాను కాబట్టే ఆయనకు టికెట్ ఇచ్చానని స్పష్టం చేశారు. ఈ కేసులో అవినాష్ ప్రమేయం ఉందన్న సునీత, షర్మిల కామెంట్స్‌కు పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. పసుపు మూకలతో చెల్లెమ్మలు చేతులు కలపారని ఆరోపించారు. తనను నేరుగా ఎదుర్కోలేక అంతా కలిసి ఒక్కసారి దాడి చేస్తున్నారని వాపోయారు. అందుకే వివేక హత్య కేసును తెరపైకి తీసుకొచ్చి అవినాష్‌ను టా÷-గ్గ్÷ట్ చేశారని అన్నారు. అవినాష్‌ను నాశనం చేయాలని రాజకీయాల నుంచి ఎలిమినేట్ చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. పులివెందుల కల్చర్, కడప కల్చర్, రాయలసీమ కల్చర్ అంటూ అవాక్కులు పేలుతున్నారని విమర్శించారు జగన్. అలాంటి సంస్కృతి తమకు లేదన్నారు జగన్. మంచి చేయడం మంచికి అండగా నిలబడటమే తెలుసున్నారు. నాలుగు దశాబ్దాలుగా టీడీపీ అక్రమాలను ఎదుర్కొంటి ఈ పులివెందుల బిడ్డలే అన్నారు. పులివెందుల అంటే అభివృద్ధికి, నమ్మకానికి నిదర్శనమని అన్నారు. ఇదో సక్సెస్ స్టోరీ అని చెప్పుకొచ్చారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తలపెట్టిని అభివృద్ధిని మరో రెండు అడుగులు ముందుకే తీసుకెళ్లామన్నారు. అలాంటి పులివెందులలో వైఎస్, జగన్ ముద్రలేకుండా చేయాలని కొందరు కుట్ర పన్నారన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురందేశ్వరి యత్నిస్తున్నారని అన్నారు. వారి కుట్రలో భాగంగానే కొందరు వైఎస్ వారసులమని ముందుకొస్తున్నారని సునీత, షర్మిలను ఉద్దేశించి విమర్శించారు. అలాంటి వాళ్లకు బుద్ధి చెప్పాల్సింది, వైఎస్‌కు నిజమైన వారసులెవరో చెప్పాల్సింది ప్రజలే అన్నారు. అలాంటి ప్రజల్లో తనకు మంచి పేరు ఉందని దాన్ని తట్టుకోలేక తన ఇద్దరు చె÷-లలెళ్లతో కలిసి పచ్చ మూక కుట్ర చేస్తోందని ధ్వజమెత్తారు. వైఎస్ కుటుంబాన్ని టార్గెట్ చేసిందెవరో... ఆయనపై కేసులు పెట్టిందెవరో... విగ్రహాలు తొలగిస్తామన్నదెవరో ప్రజలకు బాగా తెలుసున్న జగన్... అలాంటి వారితో చేతులు కలిపిన వ్యక్తులు వైఎస్ వారసులు ఎలా అవుతారని అన్నారు. పసుపు చీరలు కట్టుకొని వైఎస్ఆర్ శత్రువులతో చేతులు కలిపిన వారు వారసులా అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని విడగొట్టిన కాంగ్రెస్‌కు ఎవరు ఓటు వేస్తారని ప్రశ్నించారు. తమ ఓట్లు చీలిస్తే ఎవరికి ప్రయోజనమో గుర్తించాలని ప్రజలకు సూచించారకు. తన చిన్నాన్నను చెప్పింది ఎవరో దేవుడికి, జిల్లా ప్రజలకు బాగా తెలుసు అన్నారు జగన్. నిందితులకు ఎవరు మద్దతు ఇస్తున్నారని కూడా తెలుసు అన్నారు. వివేకాకు రెండో భార్య సంతానం ఉన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. హత్య జరిగిన రోజు ఎవరు ఫోన్ చేస్తే అవినాష్ అక్కడకు వెళ్లారో... పదే పదే మీడియాలో ఆయన సంధిస్తున్న ప్రశ్నలు నిజం కాదా అని నిలదీశారు. అన్యాయంగా నాడు ఎన్నికల్లో ఓడించిన వాళ్లే ఇప్పుడు కుట్రలు చేస్తున్నారని... వారిచ్చిన స్క్రిప్టులనే వీళ్లు చదువుతున్నారని అన్నారు. అలాంటి వాళ్లు వైఎస్ వారసులు ఎలా అవుతారని ప్రశ్నించారు.

## 400సీట్లలో ఒకటి గెలిచాం ఇంకా 399 గెలవాల్సి ఉంది

- బండి సంజయ్ నామినేషన్‌లో గుజరాత్ సిఎం

**నేటి ఫోకస్ న్యూస్, కరీంనగర్-ఏప్రిల్25:**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. వీరంతా వెంటరాగా రిటర్నింగ్ అధికారికి బండి సంజయ్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు బండి సంజయ్ నామినేషన్ తర్వాత కరీంనగర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బీజేపీ నేతలు విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కులేదని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే గుజరాత్‌లో బీజేపీ ఖాతా తెరిచిందని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రబాయి పటేల్ తెలిపారు. సూరత్ లోక్‌సభ స్థానాన్ని బీజేపీ ఏకగ్రీవంగా గెలుచుకుందన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో 400 సీట్లలో విజయం సాధిస్తామన్న ఆయన, ఇంకా 399 సీట్లలో మనం గెలిపించాలని పిలుపునిచ్చారు. మోదీజీ మూడోసారి ప్రధానమంత్రి కానున్నారని స్పష్టం చేశారు. మోదీని ఆశీర్వదించండి.. తెలంగాణ సంక్షేమాన్ని మోదీ చూసుకుంటారన్నారు భూపేంద్రబాయి. నరేంద్ర మోదీ పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గౌరవాన్ని పెంచారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపి, భారత విద్యార్థులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోదీకే దక్కిందన్నారు. మా కెప్టెన్ మోదీ..కాంగ్రెస్ కెప్టెన్ ఎవరని ప్రశ్నించారు బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్. తానూ లోకల్, బీఆర్ఎస్ అభ్యర్థి నాన్‌లోకల్, కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా గుర్తుపట్టలేని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. తనను ఓడగొట్టడానికి ఆ రెండు పార్టీలు ఏకమయ్యాయని మండిపడ్డారు. 12వేల కోట్ల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన తనకే ప్రజల మద్దతు ఉందన్నారు బండి సంజయ్. దేశం మొత్తం ప్రధాని నరేంద్ర మోదీ వైపు చూస్తోందన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి. మరోసారి బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్ కోసం అన్ని వర్గాల ప్రజలు మే 13న ఓటు వేయాలని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు.

## ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మెట్రో రైలులో సందడి

- ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్న నేతలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్25:**

హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మెట్రో రైలులో సందడి చేశారు. ఎల్బీనగర్ నుంచి కూకట్‌పల్లి వరకు మెట్రోలో ప్రయాణించారు. మెట్రోలోని ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యాలయంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఆరుగురు ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. మల్కాజ్‌గిరి నివాసి రాగిడి లక్ష్మారెడ్డిని ఎంపీగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తనదైన శైలిలో సెటైర్లు వేశారు మాజీ మంత్రి మల్లారెడ్డి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణలో కరువు వచ్చిందన్నారు మల్లారెడ్డి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి. కొడంగల్‌లో ఓడిపోయి, మల్కాజ్‌గిరి ఎంపీగా గెలిచిన రేవంత్‌రెడ్డి.. ఏనాడు నియోజకవర్గం వైపు తిరిగి చూడలేదని గుర్తు చేశారు.

## ఐపీఎల్ మ్యాచ్ నేపథ్యంలో మెట్రో వేళల్లో మార్పులు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్25:**

హైదరాబాదీలకు సౌకర్యవంతమైన సేవలు అందిస్తోంది మెట్రో. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రయాణికులకు గమ్య స్థానాలకు చేరుస్తోంది. మరీ ముఖ్యంగా వేసవిలో బస్సుల్లో ప్రయాణించడం ఇబ్బందిగా ఫీలవుతున్న ప్రయాణికులు తక్కువ ఖర్చులో ఎంచక్కా ఏసీలో ప్రయాణిస్తున్నారు. ఇక ప్రయాణికుల అవసరాలతో పాటు మరికొన్ని ప్రత్యేక సందర్భాల్లో మెట్రో సమయాలను పొడగిస్తుంటారు మెట్రో అధికారులు. ఈ క్రమంలోనే తాజాగా ఐపీఎల్ మ్యాచ్ నేపథ్యంలో మెట్రో వేళల్లో మార్పులు చేసింది. ఐపీఎల్ 17వ సీజన్‌లో భాగంగా ఈ రోజు హైదరాబాద్ ఉప్పల్ స్టేడయంలో మ్యాచ్ జరుగుతోన్న విషయం తెలిసిందే. హైదరాబాద్, బెంగళూరు జట్ల మధ్య సాయంత్రం మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలోనే ఉప్పల్ మార్గంలో మెట్రో రైళ్ల సమయం పొడిగించారు. సాధారణంగా రాత్రి 10 గంటలకు చివరి మెట్రో ఉంటుంది. అయితే ఈరోజు సమయం పొడగించారు. అర్ధరాత్రి 12.15 గంటలకు చివరిగా రైళ్లు బయలుదేరనున్నాయి. 1.10 గంటలకు ఇవి గమ్యస్థానాలకు చేరుకోనున్నాయి. ఈ సమయంలో ఉప్పల్ స్టేడియం-ఎన్‌జీఆర్ఐ స్టేషన్లలో మాత్రమే ప్రవేశానికి అనుమతించనున్నారు. ఉప్పల్ మార్గంలోని మిగతా స్టేషన్లలో ట్రైన్ దిగే వారికే అనుమతి ఉంటుందని.. ఎక్కడానికి వీలుండదని స్పష్టం చేశారు. మిగతా మార్గాల్లో మాత్రం ప్రతీ రోజూ నడిచే నిర్ణిత వేళలలో మాత్రమే హైదరాబాద్ మెట్రో సేవలు కొనసాగుతాయన్నారు.

## ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

- ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ నోటీసులు?

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్25:**

ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకున్నది. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి. ఇప్పటికే ఆయనపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీచేసిన విషయం తెలిసిందే. అయిదే ఆ నోటీసులకు ప్రభాకర్ రావు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో తాజాగా రెడ్ కార్నర్ తాఖీదులిచ్చారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రణీత్ రావును పోలీసులు అరెస్టు చేసిన తర్వాత ఫ్యామిలీ ట్రిప్ పేరుతో ఆయన రాష్ట్రం విడిచిపెట్టి పోయారు. అనంతరం విదేశాలకు వెళ్లిపోయారు. అయితే ప్రస్తుతం ఆయన అమెరికాలోని టెక్సాస్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆరు నెలల వీసాపై ప్రభాకర్‌రావు అక్కడికి వెళ్లినట్లు తెలిపారు. కాగా, తాను క్యాన్సర్ చికిత్స కోసం అమెరికా వచ్చినట్లు ప్రభాకర్‌రావు ఇప్పటికే వెల్లడించారు.

## మాధవీలత ఆస్తులు 218కోట్లు



- నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి 32కోట్లు
- నామినేషన్లలో ఆస్తుల వివరాల వెల్లడి..

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్25:**

తెలంగాణ రాష్ట్రంలో నామినేషన్ల పక్రియ నేటితో ముగియనుండడంతో నామినేషన్ల జోరు అందుకుంది. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీ అభ్యర్థులు ఇప్పటికే తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు వారు సమర్పించిన అఫిడవిట్లలో ఆస్తులు, అప్పుల వివరాలను కూడా వెల్లడించారు. ఇక హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలతతన కుటుంబ చర, స్థిరాస్తుల విలువ రూ.218 కోట్లుగా వెల్లడించారు. హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి మాధవీలత బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆమె దాఖలు చేసిన ఎన్నికల అఫిడవిట్ ప్రకారం.. తన కుటుంబ చరాస్తుల విలువ రూ. 165.46 కోట్లు కాగా, స్థిరాస్తుల విలువ రూ. 55.92 కోట్లుగా వెల్లడించారు. మొత్తం రూ.27.03 కోట్ల మేర అప్పులు ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. విరించి లిమిటెడ్, వినో బయోటెక్‌లలో తన పేరిట రూ.8.92 కోట్ల విలువైన షేర్లు, తన భర్త కొంపెల్ల విశ్వనాథ్ పేరిట రూ.56.19 కోట్ల విలువైన షేర్లు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా అన్‌లిస్టెడ్ కంపెనీలైన గజ్వేల్ డెవలపర్స్, పీకేఐ సొల్యూషన్స్, విరా సిస్టమ్స్‌లలో తన పేరిట రూ.16.27 కోట్ల షేర్లు, తన భర్త పేరిట రూ.29.56 కోట్ల విలువైన షేర్లు ఉన్నట్లు అఫిడవిట్‌లో పొందుపరిచారు. ఇక మొత్తం ఇద్దరి పేరిట 5 కిలోల బంగారం ఉన్నట్లు పేర్కొన్నారు. అందులో 3.9 కిలోలు తన పేరుమీద కాగా, 1.11 కిలోల బంగారు ఆభరణాలు తన భర్త పేరిట ఉన్నట్లు వివరించారు. అయితే, సొంతంగా ఎలాంటి వ్యవసాయ భూములు, వాహనాలు లేవని పేర్కొనడం గమనార్హం. తనపై ఒక క్రిమినల్ కేసు కూడా ఉన్నట్లు మాధవీలత తన ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించారు. ఇక తాను పొలిటికల్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ చేసినట్లు పేర్కొన్నారు. ఇకపోతే మాజీ మంత్రి జానారెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి బరిలో నిలిచారు. ఆయన పార్టీ సీనియర్ నాయకులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అఫిడవిట్‌లో తన పేరుతో రూ.32.04 కోట్ల ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. అందులో ఆయన పేరున రూ.24,84,20,025 ఆస్తులు ఉండగా, తన భార్య పేరున రూ.7,20,03,724 ఆస్తులు ఉన్నట్లు చూపించారు. వివిధ బ్యాంకుల నుంచి రూ.17,41,50,500 అప్పుగా తీసుకున్నానని, భార్య పేరున రూ.25.29 లక్షలు అప్పులు ఉన్నట్లు తెలిపారు. కాగా, నల్లగొండ స్థానం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ హోరాహోరీగా పోరాడుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి నల్లగొండ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి పోటీచేస్తున్నారు.

## రాజధాని లేని రాష్ట్రం ఏపీ మాత్రమే..

- పదేళ్లుగా ఎలావుందో ఇప్పుడూ అంతే
- అమరావతిని భ్రమరావతి చేసిన జగన్, బాబు
- విజయవాడ ప్రచారంలో నిప్పులు చెరిగిన షర్మిల

**నేటి ఫోకస్ న్యూస్, విజయవాడ-ఏప్రిల్25:**

గత ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్‌ను రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేశారని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఏపీలో రాజధాని ఎక్కడో చెప్పుకోలేని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రం ఎక్కడైనా ఉంటుందా అని ప్రశ్నించారు. వైస్-ఎస్ జగన్ పాలనపై కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. ఒక్కచాన్స్ అంటూ జగన్ సీఎం అయి ప్రజలను మోసం చేశారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ తరఫున ఆమె విజయవాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఒక్కసారి అవకాశమిస్తే అమెరికాలోని వాషింగ్టన్ డీసీని మించిన రాజధాని చేస్తానని జగన్ చెప్పారు. కానీ గెలిచాక ఏపీకి రాజధానే లేకుండా చేశాడని ఎద్దేవా చేశారు. ఏపీ అభివృద్ధి కోసం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి రాజధాని లేదు. – రాజధాని లేని రాష్ట్రం ఎక్కడా లేదు...మన రాష్ట్రానికే ఈ దుస్థితి. మనకు చేతిలో చిప్ప తప్ప ఏమి లేదు‘ అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి వ్యాఖ్యలు చేశారు.జగన్, చంద్రబాబు, మోదీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపట్టారు. చంద్రబాబు సిరంగపూర్ అన్నారని..త్రీడీ గ్రాఫిక్స్ చూపించి 30 వేల ఎకరాలు తీసుకున్నారని తెలిపారు. 2015 లో మోడీ వచ్చి భూమి పూజ చేసి.. యమునా నది నుంచి మట్టి తెచ్చి ఇచ్చారని.. ఇక మనకు చివరకు మిగిలింది మట్టే అంటూ కామెంట్స్ చేశారు. ఢిల్లీని తలదన్నే రాజధాని ఉండాలని మోడీ చెప్పారని.. బాబు సింగపూర్ లాంటి రాజధాని అన్నారన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవ రాజధాని అన్నారని.. అమరావతి కాస్తా చివరికి భ్రమరావతి చేశారంటూ మండిపడ్డారు. హైదరాబాద్ తానే కట్టానని చంద్రబాబు అన్నారని.. హైదరాబాద్ మించిన రాజధాని అని మళ్ళీ చెప్పారన్నారు. బాబు హయాంలో తాత్కాలిక భవనాలు తప్ప మిగిలింది ఏమి లేదన్నారు. దేశ విదేశాలు తిరిగారు తప్పా... పెట్టుబడులు రాలేదని అన్నారు. ఉద్యోగాలు లేవని.. పరిశ్రమలు లేవన్నారు. ఇక జగన్ మోహన్ రెడ్డి గెలిస్తే వాషింగ్టన్ డీసీ అన్నారని,... తర్వాత ఒక్కటి కాదు మూడు రాజధానులు అన్నారని ఎద్దేవా చేశారు.

## కవితకు బెయిల్ కోసం మొక్కులు

- కొండగట్టులో 116 కొబ్బరికాయలు కొట్టిన అభిమానులు

**నేటి ఫోకస్ న్యూస్, జగిత్యాల-ఏప్రిల్25:**

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు మే 6వ తేదీకి వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమెకు బెయిల్ రావాలని కోరుతూ కొండగట్టు ఆంజనేయ స్వామికి 116 కొబ్బరి కాయలు కొట్టారు. బోధన్‌కు చెందిన శేఖర్, శంకర్ కలిసి కొండగట్టు అంజన్నకు కొబ్బరికాయలు కొట్టి.. కవితకు బెయిల్ రావాలని ప్రార్థించారు. రౌస్ అవెన్యూ కోర్టులో బుధవారం ఈడీ తరఫున జోహెబ్ హుస్సేన్ వాదనలు వినిపిస్తూ కోర్టు అనుమతితోనే నిందితులు అప్రూవర్లుగా మారారని,వారిని అనుమానించడం కోర్టు నిర్ణయాన్ని తప్పుబట్టడ మేనన్నారు.

## కాంగ్రెస్‌లోకి తుర్కయాంజాల్ ఛైర్మన్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్25:**

బీఆర్ఎస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల అమరేందర్‌రెడ్డి, ఆయన సతీమణి 15వ వార్డు కౌన్సిలర్ వేముల స్వాతి, మునగనూర్ మాజీ ఎంపీటీసీ నక్క శ్రవంతి రమేష్‌గౌడ్, మున్సిపాలిటీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరినాయక్‌తో పాటు వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నివాసంలో వారంత కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, హరిత ధన్‌రాజ్‌గౌడ్, వంశీధర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీకిచెందిన సీనియర్ నాయకులు ఒక్కొక్కరు మెల్లగా కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటిస్తూ వారంతా ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలువగానే బీఆర్ఎస్‌కు చెందిన 19వ వార్డు కౌన్సిలర్ కవిత శేఖర్‌గౌడ్, ఆ తర్వాత మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ప్రధాన అనుచరుడైన ఇంజాపూర్‌కు చెందిన నోముల కృష్ణగౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ ఛైర్మన్ సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు కొత్తకుర్మ సత్తయ్య, ఇంజాపూర్‌కు చెందిన కౌన్సిలర్ బొక్క రవీందర్‌రెడ్డి, కమ్మగూడకు చెందిన ప్రేంకుమార్‌తో పాటు అనేక మంది వార్డు స్థాయి నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. త్వరలో మరికొంత మంది కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మల్‌రెడ్డి రంగారెడ్డిని, కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించిన వారే రంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కాంగ్రెస్‌లో చేరడానికి ముందు వరుసలో నిలిచున్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పరిస్థితి అధ్వానంగా మారింది. ఏకంగా బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల అమరేందర్‌రెడ్డి బుధవారం ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో చేరడంతో బీఆర్ఎస్ పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. కాంగ్రెస్‌కు చెందిన సీనియర్ నాయకులు కొందరు బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ల చేరికను పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. ఎన్నికలకు ముందు మల్‌రెడ్డి రంగారెడ్డిని పూర్తిగా వ్యతిరేకించిన వారిని ఎందుకు చేర్చుకుంటున్నారని అధిష్ఠానంతో వాగ్వాదానికి దిగుతున్నారు. బీఆర్ఎస్ నాయకులను చేర్చుకోవద్దని సోషల్ మీడియా ద్వారా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ వారందరిని కాంగ్రెస్‌లో చేర్చుకోవడం పట్ల వారు నిరుత్సాహంగా ఉన్నారు. కొన్ని వార్డుల్లో రాజకీయ ప్రత్యర్థులు కూడా ఒకే గూటికి రావడంతో పరిస్థితి ఎలా ఉండబోతుందోనన్న ప్రశ్న తలెత్తుతుంది.

## పాట్నా రైల్వే స్టేషన్ సమీపంలో భారీ అగ్నిప్రమాదం


**నేటి ఫోకస్ న్యూస్, పాట్నా-ఏప్రిల్25:** పాట్నా జంక్షన్ రైల్వే స్టేషన్ సమీపంలోని హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ప్రాథమికంగా సిలిండర్ పేలుడు అగ్నిప్రమాదానికి కారణమని తెలుస్తోంది.పాట్నా జంక్షన్ రైల్వే స్టేషన్‌కు సమీపంలోని ఓ హోటల్‌లో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో కనీసం ఆరుగురు మరణించారని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నందున 20 మందికి పైగా ప్రజలను సురక్షితంగా చేర్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న హోంగార్డు, ఫైర్ సర్వీసెస్ డీజీ శోభా ఓహత్కర్ విలేకరులతో మాట్లాడుతూ, “మేము 16,000 కంటే ఎక్కువ హోటళ్లలో ఫైర్ ఆడిట్ చేసాము. అది ఇంకా కొనసాగుతోంది, వారికి ఫైర్ ఆడిట్‌లో నిర్దిష్ట సూచనలు ఇచ్చాము. కొందరు అనుసరించారు.. కొందరు నిర్లక్ష్యంతో సూచనలను పాటించరు.. ఇది ప్రాథమికంగా, సిలిండర్ పేలుడు కారణంగా మంటలు చెలరేగినట్లు కనిపిస్తున్నాయి.” “మేము మంటలను అదుపులోకి తెచ్చాము, దీని గురించి ఉదయం 11 గంటలకు సమాచారం అందింది. సరైన విచారణ ద్వారా ఖచ్చితమైన కారణం కనుగొని.. తగిన చర్యలు తీసుకుంటాము” అని చెప్పారు.




# కార్తీ సర్దార్‌కు సీక్వెల్..

పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో కార్తీ హీరోగా ద్విపాత్రాభినయం చేసిన చిత్రం 'సర్దార్'. 2022లో విడుదలై సూపర్ హిట్ జాబితాలో నిలిచింది. వసూళ్ల పరంగా రూ.100 కోట్లు సాధించింది. మినరల్ వాటర్ పేరుతో విక్రయించే తాగునీటిలో ఉండే శరీరానికి హాని కలిగించే అంశాలు, వాణిజ్య పరమైన రాజకీయాలను దర్శకుడు కళ్ళకు కట్టినట్టు చూపించారు. ఇందులో హీరో కార్తీ పోలీస్ ఆఫీసర్‌గా, రా ఏజెంట్‌గా నటించి, ప్రేక్షకుల మనసులను గెలుచుకున్నారు. యాక్షన్, థ్రిల్లర్ కోణంలో సాగిన ఈ చిత్రంలో రజీషా విజయన్, రాశీ ఖన్నా, లైలా,చుంకీపాండే ప్రధాన పాత్రలను పోషించగా జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం సమకూర్చారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సీక్వెల్ సర్దార్ 2 రూపొందనుంది. కార్తీజన్మదినం సందర్భంగా మే 25న ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. దీపావళికి ఫస్ట్ లక్ రిలీజ్ చేసి వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ దఫా సినిమాలో డ్రగ్స్ అక్రమ రవాణాను ప్రధానాంశంగా చేసుకుని 'సర్దార్-2'ను తెరకెక్కించాలని దర్శకుడు పీఎస్ మిత్రన్ ప్లాన్ చేసినట్టు సమాచారం. ముఖ్యంగా సమాజానికి, యువతకు మాదకద్రవ్యాలు ఏ విధంగా హాని కలిగిస్తున్నాయే అంశంతో యవతలో చైతన్యం, అవగాహన కల్పించేలా ఈ కథను సిద్ధం చేసినట్టు తెలుస్తుంది.

# రామాయణం కోసం శ్రమిస్తున్న రణ్‌బీర్..



యానిమల్‌తో సూపర్ హిట్ అందుకున్న రణ్‌బీర్ కపూర్ తర్వాత సినిమా కోసం సిద్ధమవుతున్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో భారీ వ్యయంతో రూపొందించనున్న 'రామాయణ'లో ఆయన లుక్ కోసం జిమ్‌లో శ్రమిస్తున్నారు. ఎంతోమంది సెలబ్రిటీల వ్యక్తిగత ట్రైనర్ శివోహం.. 'యానిమల్' నుంచి 'రామాయణ' వరకు రణ్‌బీర్ ఎంతో చమటోడ్చినట్లు రాసుకొచ్చా రు. 'మూడు సంవత్సరాల నుంచి రణ్‌బీర్ ఎంతో కష్టపడుతున్నారు. జీవితంలో షార్ట్‌కట్‌లు తీసుకోవడం వల్ల సాధించేదేమీ లేదు. మనం అను కున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి తగిన ప్రణాళిక అవసరం. ఆయన సంకల్పం చాలా గొప్పది. మీతో ఇన్నేళ్ల నా ప్రయాణం మర్చిపోలేని జ్ఞాపకాలను ఇచ్చింది. తదుపరి బ్లాక్‌బస్టర్‌కు ముందుగానే శుభాకాంక్షలు' అని రాసుకొచ్చారు. 'యానిమల్' లుక్‌ను కొత్త ఫొటోతో పోలుస్తూ ఒక ఇమేజ్‌ను షేర్ చేశారు. దీనికి 'రామాయణ ది ఫిల్మ్' అనే హ్యాష్ ట్యాగ్‌ను జోడించారు. ఈ చిత్రంలో రణ్‌బీర్ లుక్ అదిరిపోయిం దంటూ నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. ఇటీవలే రణ్‌బీర్ విలువిద్య నేర్చుకుంటున్న ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ చిత్రం కోసం ఆయన కొన్ని రోజుల పాటు మాంసాహారం, మద్యపానం మానేశారు. భారీ తారాగణంతో నిర్మిస్తున్న 'రామాయణ' అప్‌డేట్స్ కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కొన్ని నెలల పాటు ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకొన్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా ముంబయిలోని ఓ స్టూడియోలో చిత్రీకరణ మొదలైంది. ఇందులోని నటీనటులు లుక్‌లు లీక్ కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. దీనికి తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌కు అప్పగించినట్లు సమాచారం. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్ సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. 3భాగాలుగా విడుదల చేయాలని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు. తొలి పార్ట్‌ను 2025 దీపావళికి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు.



# వాణిజ్య ప్రకటనలతో మహేశ్ బిజీ బిజీ..



సూపర్‌స్టార్ మహేష్ సినిమాలు చేస్తూనే మరోపక్క వాణిజ్య ప్రకటనలు, వ్యాపారాలతోనూ బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఆయన హైదరాబాద్‌లో ఏషియన్ సంస్థతో కలిసి ఏఎంబి సినిమాస్ పేరుతో మల్టీప్లెక్స్‌ని నిర్వహిస్తున్నారు. ఏషియన్ మహేష్ బాబు మల్టీప్లెక్స్ అనగానే ఒక ల్యాండ్ మార్క్ అయిపోయింది. ఇప్పుడు మహేష్ బాబు తన బిజినెస్‌ని మరింత పెంచుతున్నారు. మరోసారి ఏషియన్ సంస్థతో కలిసి ఇదే ఏఎంబి పేరుతో బెంగళూరులో మల్టీప్లెక్స్ మొదలు పెట్టబోతున్నారు. ఇక ఈ మల్టీప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఏషియన్ సంస్థ ఒక అధికారిక ప్రకటన రిలీజ్ చేసింది. ఈ పూజా కార్యక్రమాలలో ఏషియన్ సంస్థ చీఫ్ సునీల్ నారంగ్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు, కన్నడ నిర్మాత రాక్‌లైన వెంకటేష్ ఉన్నాయి. ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే మహేష్‌బాబు కుటుంబ సభ్యులు ఎవరూ ఈ వేడుకలో పాల్గొనలేదు. 'నమ్మ బెంగళూరు ఆట చూస్తావా? మీ అభిమాన ఎఎంబీ సినిమాస్ ఇప్పుడు బెంగళూరులో అడుగుపెట్టబోతోంది. నేడే పూజా కార్యక్రమాలు జరిగాయి' అని ఎఎంబీ సినిమాలో అధికారిక ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన పోస్ట్‌కు మహేష్ రీపోస్ట్ చేశారు.



# గోట్ సినిమా కోసం శ్రీలీలకు ఆఫర్..



దర్శకుడు వెంకట్ ప్రభు సినిమాలకు ఓ ప్రత్యేకత ఉంటుంది. టెక్నికల్‌గా హైలో ఉంటుంది. స్క్రీన్ మొత్తం నటీనటులు కనిపిస్తారు. విజయ్‌తో ఆయన తెరకెక్కిస్తున్న గోట్ చిత్రంలోనూ ఇవి కొనసాగుతున్నాయని టీమ్ చెబుతోంది. ఈ చిత్రం తర్వాత తన 69వ చిత్రం చేసి విజయ్ నటనకు స్వస్తి పలకనున్నారనే టాక్ కొంత కాలంగా వినిపిస్తోంది.వెంకట్‌ప్రభు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టెయిన్‌మెంట్ సంస్థ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. నటి మీనాక్షి చౌదరి, స్నేహ, లైలా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రశాంత్, ప్రభుదేవా, వైభవ్, ప్రేమ్‌జీ, మైక్ మోహన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నట్లు యూనిట్ వర్గాల నుంచి సమాచారం. అయితే ఈ చిత్రం గురించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఇందులో ఓ పత్యేక పాత్రలో త్రిష తళుక్కుమన బోతున్నట్లు వార్తలు వచ్చాయి.